Regd. No. H. 18.

ఏడు ప్రతి 0–30 పై.

శుక్రవారం 13-2-70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 7

ఫిల్టరు పాయింట్లు
బోరువెల్సు
పైపులకు స్టాటుపైన, డిల్లింగు పైన
తెల్లుకోయుట వగైరా వర్క్సు షాపు
వసుంధర
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

14-2-70 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
THE POPPY IS
ALSO A FLOWER
నల్లమందు దొంగలు
యూల్ బ్రిన్నర్ నటించింది.
(కలర్).

# తెలంగాణా గొడవలు–

## ● 1972 నాటికి ప్రత్యేక తెలంగాణా తప్పదని ఆంధ్ర తెలంగాణా నాయకులందరూ వొప్పుకొంటున్నారు!

## ● గోవర్ధనరెడ్డికాదు, ఇంకా కొందరుకూడా ముఖ్యమంత్రి వలలో పడినా ఆశ్చర్యంలేదు!

## ● ముఖ్యమంత్రిమీద, ప్రభుత్వంమీద కమ్యూనిస్టుల, మతోన్మాదుల పలుకుబడి?

ఇంతవరకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రవాదాన్ని వ్యతిరేకించిన వి. బి. రాజు, నూకల రామచంద్రారెడ్డిలాంటి ఆరితేరిన తెలంగాణా రాజకీయవాదులు సైతం బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకంగా రంగంలోకి దిగారు. వీరిప్పటికీ ప్రత్యేక రాష్ట్రవాంఛను సమర్థించడంలేదు. కాని ప్రజాభిప్రాయ సేకరణ చేయమంటున్నారు. ఈవిధంగా ఈ సమస్యకు ప్రజాస్వామికమైన పరిష్కారం జరగాలంటున్నారు.

పరిమితమైన ఈ ఆశయంకోసం వీరు, వీరి అనుచరులు, ప్రత్యేకరాష్ట్రవాదులతో కలిసి శాసనసభలో 82 గురితో తెలంగాణా ఐక్యసంఘటనను ఏర్పాటుచేశారు. వీరు, సిండికేట్ కాంగ్రెస్‌వారు సమష్టిగా ప్రతిపక్షాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన నవలంబించలేదు. నూకలవారి నాయకత్వం క్రింద సమష్టి ప్రతిపక్షంగా వ్యవహరించ దానికి తమకు అభ్యంతరంలేదనికూడా సిండికేట్‌వారు స్పష్టపరచారు. ఐతే ప్రజాభిప్రాయ సేకరణకుకూడా సమ్మతించండి అన్నారు వీరితో చేరిపోతామని తెలంగాణా ఐక్యసంఘటనవారంటున్నారు. బహుశా ఇందుకుకూడా సిండికేట్ నాయకత్వం సమ్మతించవచ్చును.

ఏమైనా, ఇక్కడ గమనించవలసిందేమిటంటే, బ్రహ్మానందరెడ్డిగారికి రాష్ట్ర



ప్రత్యేక తెలంగాణావాదం వీరి వైఖరివల్లనే బలపడుతున్నదా?

కాంగ్రెస్‌లోను, శాసనసభలోను బలం చెక్కుచెదరకుండా వుండవచ్చును. కాని ఈప్రాంతం ఆలోచనా పరుల్లోను, మేధావుల్లోను ప్రత్యేకతాభావం, రాష్ట్రవిభజన తప్పనిసరన్నభావం బలపడిపోతున్నది.

ప్రజాస్వామ్యంపేర, తనకున్న మెజారిటీ బలం ఆధారంగా బ్రహ్మానందరెడ్డిగారు తన వాగ్దానాలనుకూడా నిర్లక్ష్యంచేసి, అధికారంలోను పదవిలోను వుండే తన హక్కు నుపయోగించుకుంటున్నారు. కాని వీరి పదవీవాంఛ, రాష్ట్రసమైక్యతకు, తెలుగు ప్రజల ఐక్యతకు తీరనిహాని కలిగిస్తున్నదన్న వాస్తవాన్ని ఆయనగాని, ఆయన అనుచరవర్గంగాని గమనించడంలేదు.

ఈనాడు ఏ రాజకీయవేత్తను కదిపినా, అతను ఆంధ్రప్రాంతానికి చెందిన వ్యక్తి కావచ్చును, తెలంగాణాకుచెందిన వ్యక్తి కావచ్చును, 1972 నాటికి ప్రత్యేక తెలంగాణా అవతరణ తథ్యమని రహస్యంగా ఒప్పుకుంటున్నారు. తగాదాఅల్లా అప్పటివరకు ఎవరు అధికారంలో వుండాలనేదే. ఇది సమైక్యతలో విశ్వాసమున్నవారికి, సమైక్యతను కాంక్షిస్తున్నవారికి తీరని ఆశాభంగాన్ని కలిగిస్తున్నది.

వి. బి. రాజు, నూకల, తెలంగాణాపేర ముఖ్యమంత్రి కాలేకపోయామనే నిస్పృహతో, ప్రత్యేక రాష్ట్రవాదులతో చేరిపోయారన్న ప్రచారం అధికారకాంగ్రెస్‌వర్గాలవారు చేస్తున్నారు. ఇదెంతవరకు నిజమో తెలియదు. నిజానికి పదవీకాంక్షలేని రాజకీయవాది ఎవరున్నారు? అసలు రాజకీయాలెందుకు, అధికారంకోసం కాకపోతే? కనుక ఇలాంటి ప్రచారంవల్ల కలిగేఫలితం శూన్యం. కాని పూర్వంకంటే ఈనాడు, ప్రత్యేక రాష్ట్రాన్ని కోరే కాంగ్రెస్ నాయకులసంఖ్య అధికమన్న విషయం నిర్వివాదాంశం. ఎన్నోకారణాలవల్ల ప్రత్యేకరాష్ట్రాన్ని కాంక్షిస్తున్న కాంగ్రెస్ శాసనసభ్యులు, ఇతర్లు బ్రహ్మానందరెడ్డిగారి వలనుంచి బయటపడలేకపోతున్నారు. ఉదాహరణకు వలవాయి గోవర్ధనరెడ్డిని తీసుకోనండి. అతను నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టు వామపక్షానికి చెందినమైన [illegible] వర్గంనుంచి ఎన్నికై శాసనసభలో ప్రవేశించారు. అతను ప్రత్యేక రాష్ట్రోద్యమంలో నిన్న మొన్నటివరకు ప్రధానమైనపాత్ర నిర్వహించారు. శాసనసభలో ఏర్పడిన తెలంగాణా ఐక్యసంఘటనలో చేరకుండా నేతకంపెట్టారు. నెల్లాళ్ళకిందట శాసనసభలో, "ప్రస్తుతానికి నేను ఎప్పుడెక్కడ వున్నానో అక్కడే వుండదలచుకున్నానని" చెప్పారు. కారణం వూహించడం కష్టంకాదు. నల్లగొండజిల్లాలో పోలీసువారు కన్నుమూసు

—తరువాత 7 వ పేజీలో

# గురుమూర్తి మరణం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. గురుమూర్తి హృదయచలన మాగి, మంగళవారం అర్ధరాత్రిసమయంలో సికిందరాబాదులో హఠాత్తుగా కన్నుమూశారు. వారివయస్సు 58 సంవత్సరాలు.

గురుమూర్తి గత జులైలో మంత్రిత్వానికి రాజీనామా యిచ్చినతర్వాత గుండెపోటు వచ్చింది. దానినుంచి కోలుకున్నారు. దాదాపు విశ్రాంతి జీవితాన్నే గడుపుతుండినారు. గాని డిసెంబరులో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనతర్వాత అన్ని జిల్లాలు అవిరామంగా పర్యటించారు. జనవరి 19 తేది నెల్లూరు మహాసభలకు అధ్యక్షత వహించారు. కృశించిన దేహం, వాడిన ముఖం వారు ఇంకా పూర్తిగా స్వస్థులు కాలేదని సూచించింది. ఆయన మాటలో మాత్రం దృఢత్వం తగ్గలేదు. 19 రాత్రి విందులో సిగరెట్ ముట్టించి, బెజవాడ పాపిరెడ్డిగారిని కాంగ్రెస్‌లో చేరమని తమాషా పడుతుండినారు.



మంగళవారమంతా అనేక

—తరువాత 7 వ పేజీలో

సర్వతోముఖ పశుగణాభివృద్ధికి,
అధిక పాలోత్పత్తికి
'సాయిరాం' ప్రిమిక్సెడ్
పశువుల మేతలు వాడండి.

'సాయిరాం' మార్కు ప్రిమిక్సెడ్ పశువుల మేతను వాడుటవలన పాల అభివృద్ధి, కండపుష్టి, పశువుల అభివృద్ధి అచిరకాలములోనే పొందవచ్చును.

'సాయిరాం' మార్కు పశువుల మేతయందు పశువుల పెరుగుదలకు, పాల అభివృద్ధికి అవసరమగు పదార్థములు కలిపి యున్నవి. తక్కువఖరీదుతో యెక్కువ లాభములు పొందవచ్చును.

50, 75 కెజి. ల బస్తాలలో దొరకును.

ఉపయోగించు విధములు.—

(1) 300 కెజి. వరకు బరువుగల పశువులకు 1½ కెజి. నుండి 2½ కెజి.
(2) 300 కెజి. నుండి 500 కెజి. ల వరకు 1 కెజి. నుండి 2½ కెజి. (పనిలేని కాలమునందు.)
(3) పాడి పశువులకు ప్రతి 2½ కెజి. పాల ఉత్పత్తికి 1 కెజి. మేత అదనముగా వాడవలయును.
(4) 300 కెజి. నుండి 800 కెజి. ల వరకు బరువుగల యెద్దులకు పని కాలమునందు 2 కెజి. నుండి 3½ కెజి. ల వరకు వాడవలయును.

పై మేతను రెండు భాగములుగా చేసికొని ఉదయము, సాయంకాలము వేళలందు పశువులకు వాడవలయును.

తయారుచేయువారు:-
పైనీర్ ఇండస్ట్రీస్,
ప్రొ॥ పెళ్ళకూరు అశోక్‌కుమార్‌రెడ్డి.
వాటర్‌వర్క్సురోడ్ (ఫోను : 20) గూడూరు.

ఏజన్సీలు కావలసినవారు పై అడ్రసుతో సంప్రదించండి.

DWARAKA
Stockists :
MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD—NELLORE
Telephone : 946.
Latest & Moderate Varieties Available.

